హెచ్చరించినా లెక్కలేదు..

ఫ్లెక్సీ అదృశ్యమై పోయి ఉన్న భవనం

మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

- అక్రమ నిర్మాణాలపై బల్దియా చర్యలు
- అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ కొద్ది సేపటికే మాయం

మంథని, డిసెంబర్ 18: మంథని మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై బల్దియా అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నారు. అక్రమంగా నిర్మించిన ఓ భవనానికి అధికారులు కట్టించిన ఫ్లెక్సీని కొద్ది సేపటికే తొలగించడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

మంథని పట్టణానికి అనుకొని ప్రవహిస్తున్న బొక్కలవాగు నద్దినాల భూముల్లో అధికార పార్టీకి చెందిన ఓ కౌన్సిలర్ నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టినట్లు గతంలో పలు ఆరోపణలు వెల్లువెత్తిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో నద్దినాలకు సంబంధించిన భూమిలో సంబంధిత కౌన్సిలర్‌కు చెందిన భవనానికి మున్సిపల్ అధికారులు ఈ స్థలంలో ఎటువంటి వంటి నిర్మానాలు చేపట్టరాదని బుధవారం ఫ్లెక్సీ ఏర్పాటు చేయించారు. ఆదేశాలు అతిక్రమిస్తే మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మంథని మున్సిపల్ కమిషనర్ పేరిట ఫ్లెక్సీలో రాయించి, భవనానికి ఏర్పాటు చేశారు. మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ కొంత సేపటికే మాయమైంది. ఆ ఫ్లెక్సీని భవన యజమాని తొలగించారా..? లేక ఇంకెవరైనా తొలగించారా అనే విషయం తెలియదు. బొక్కలవాగు పరివాహక ప్రాంతాన్ని తగ్గిస్తూ నద్దినాలా భూములను కబ్జా చేయడంతో భవిష్యత్‌లో మంథని పట్టణానికి ముంపు సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని గతంలోనే పలువురు పేర్కొనడంతో పాటు జిల్లా ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదులు చేశారు. ప్రధాన రహదారి పక్కనే నిబంధనలకు విరుద్ధంగా బహిరంగంగా నిర్మాణాలు చేపడుతున్నా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం సైతం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో భవన నిర్మాణాలు చేపట్టవద్దని మున్సిపల్ అధికారులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం మంథనిలో చర్చనీయాంశంగా మారింది. ఫ్లెక్సీ ఏర్పాటు, అదృశ్యం పై మున్సిపల్ కమిషనర్‌ను ఫోన్లో వివరణ కోరేందుకు 'నమస్తే తెలంగాణ' పలుమార్లు ప్రయత్నించినప్పటికీ ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

నికుష్టు 2.0 యాప్‌పై శిక్షణ

పెద్దపల్లి, డిసెంబర్18: కుష్టు వ్యాధి నిర్ధారణ చేసే పద్ధతులు, మెళకువలు, నికుష్టు 2.0 యాప్‌లో డాటా ఎంట్రీపై లెప్రసీ నోడల్ పర్సన్(సూపర్‌వైజర్లు), డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చామని డీఎంహెచ్‌వో డాక్టర్ అన్న ప్రసన్న కుమారి తెలిపారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న లెప్రసీ నోడల్ పర్సన్స్, డాటా ఎంట్రి ఆపరేటర్లకు కుష్టు వ్యాధి నిర్ధారణ చేసే పద్ధతులు, మెళకువలు, నికుష్టు 2.0 యాప్‌లో డాటా ఎంట్రీ అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని లెప్రా సొసైటీ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో లెప్రా సొసైటీ ప్రతినిధి కామేశ్వరరావు, ప్రోగ్రాం అధికారి నరసింహ స్వామి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్18: ఆశన్నపల్లెలో కూస ఓదెలు, మంద మల్లమ్మ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, బీఆర్ఎస్ నాయకులు బుర్ర సదానందం, కదురు రాజిరెడ్డి పెండ్లి తిరుపతి, అడిగొప్పుల మోహన్ ఉన్నారు.

పారిశుధ్య కార్మికుల మెరుపు సమ్మె

సుల్తానాబాద్ : ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

కోల్‌సిటీ : ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

కోల్‌సిటీ, డిసెంబర్ 18: రామగుండం నగర పాలక సంస్థ పారిశుధ్య కార్మికులు బుధవారం మెరుపు సమ్మె చేపట్టారు. జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఒకరోజు దీక్ష చేపట్టారు. ముందుగా జేఏసీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం బీఆర్ఎస్ అనుబంధ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎన్.మురళీధర్ రావు దీక్షను ప్రారంభించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఇన్‌ఛార్జి కమిషనర్, అదనపు కలెక్టర్ అరుణ శ్రీకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కుమార్, నాగమణి, కిషన్ నాయక్, రాధా కృష్ణ, రాజమల్లు, శేఖర్, సంతోష్, శోభన్, సారయ్య, స్వరూప, సునీత, శారద, రాణి, అంజయ్య, రూప, పద్మ, లత, రాజేందర్, మల్లమ్మ, రవి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నెరవేర్చాలి

పెద్దపల్లి టౌన్, డిసెంబర్18: మున్సిపల్ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. సమస్యలు తీర్చాలని పెద్దపల్లి మున్సిపల్ కార్మికులు బుధవారం చేపట్టిన దీక్షలో ముత్యంరావు మాట్లాడారు. ఇక్కడ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్, మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు ఆరెపల్లి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

సుల్తానాబాద్, డిసెంబర్ 18 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్మికుల ఇచ్చిన మాట తప్పిందనీ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు విధులు బహిష్కరించి నిరసన దీక్ష చేపట్టారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టనున్నామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాక మహేశ్, సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, రాజమల్లు, ఆరెపల్లి చంద్రయ్య, తదితరులున్నారు.

మంథని, డిసెంబర్ 18: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

పెద్దపల్లి, డిసెంబర్18: వచ్చేమార్చిలో జరిగే పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టరేట్‌లో బుధవారం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. పదో తరగతి వార్షిక పరీక్షల కోసం ఇప్పటి నుంచి ప్రణాళికలు సిద్ధం చేసుకొని విద్యార్థుల సామర్థ్యాల పెంచి మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే 6, 7 తరగతుల విద్యార్థుల కోసం చివరి రెండు పీరియడ్లు రెమిడీయల్ క్లాసెస్ తీసుకోవాలన్నారు . 8, 9వ తరగతి విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంచాలని సూచించారు. డీఈవో డీ మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పీఎం షేక్, అధికారులు పాల్గొన్నారు.

కోల్‌సిటీ, డిసెంబర్ 18: రామగుండం కార్పొరేషన్‌లో అధికారులు, ఉద్యోగులు పకడ్బందీగా విధులను నిర్వర్తించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం కార్పొరేషన్ పనితీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సమీక్షించారు. టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వారా చేపట్టిన నగర అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, ఆస్త పన్ను వసూలు, టౌన్ ప్లానింగ్ తదితర అంశాలపై చర్చించారు. నగరంలోని స్తంభాలకు సోలార్ ప్యానల్ ద్వారా విద్యుత్ సరఫరా చేసే పనులను ఫిబ్రవరి వరకు పూర్తి చేయాలన్నారు. నగరంలో 1.25 కోట్లతో చేపట్టిన తాగునీటి సరఫరా పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మార్చి నాటికి కనీసం 95 శాతం పన్ను వసూలు చేసే లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈఈ రామన్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఖనిలో క్రిస్మస్ వేడుకలు

కోల్‌సిటీ, డిసెంబర్ 18: గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఇంటర్ డినోమినేషన్ పాస్టర్స్ ఫెలోషిప్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడులకు రెవరెండ్ పాల్సన్ రాజు, పాస్టర్ జయప్రకాశ్‌తో కలిసి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొని మాట్లాడారు. అంతకుముందు జరిగిన కార్యక్రమంలో సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ దంపతులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, క్రైస్తవులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 18: ముత్తారం గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామమమైన ధర్మాబాద్‌కు చెందిన ఫొటో గ్రాఫర్ శివ(22) కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. బుధవారం దశదినకర్మ చేయగా, పెద్దపల్లి ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు తమ వంతుగా నిత్యావసరల సరుకులు, నగదు శివ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లెర్ల ఉదయ్, మండల అధ్యక్షుడు వనపర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సీనియర్ ఫొటో గ్రాఫర్లు పెద్దపల్లి లక్ష్మణ్, రంగు మోహన్, చింతల శ్రావణ్, కీర్తి అనిల్, సదయ్య, చుంచు చందు పాల్గొన్నారు.

హోటళ్లలో అధికారుల తనిఖీలు

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్18: కాల్వశ్రీరాంపూర్ లోని పలు హోటళ్లు, వ్యాపార సముదాయాల్లో జిల్లా ఫుడ్‌సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ ఆర్ అనూష బుధవారం తనిఖీలు నిర్వహించారు. పలు హోటళ్లలో పరిశుభ్రతపై ఆరా తీసి, ఆహార పదార్థాలు పరిశీలించారు. కాగా పలు హోటల్ యజమానులు అధికారులకు మామూళ్లు ఇచ్చి పంపించినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అధికారులు స్పందించి కల్తీ నూనెల వ్యాపారాలపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

ఎమ్మార్సీల్లో నిలిచిన సేవలు

- కేజీబీవీల్లో ఆగిన విద్యాబోధన
- ఆందోళన చెందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

మంథనిలో తాళం వేసి ఉన్న ఎమ్మార్సీ కార్యాలయం

మంథని, డిసెంబర్ 18: సమగ్ర శిక్షా అభియాన్(ఎస్ఎస్ఏ) ఉద్యోగుల సమ్మెతో మంథని డివిజన్ పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లో ఎమ్మార్సీల్లో సేవలు పూర్తిగా నిలిచాయి. ఎన్నికల సమయంలో హన్మకొండలో సమగ్ర శిక్షా ఉద్యోగుల దీక్షా శిబిరంలో అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్షా ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి ఏడాది గడుస్తున్నా పట్టించుకోక పోవడంతో ధర్నాకు దిగిన విషయం విధితమే. ఇచ్చిన మాట ప్రకారం తమను రెగ్యులరైజ్ చేయడంతో పాటు పే స్కేల్ అమలు చేయాలని, 9 రోజులుగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగులంతా ఆందోళన చేస్తున్నారు. ఈఅ నేపథ్యంలో మంథని డివిజన్‌లోని ఎమ్మార్సీ కేంద్రాల్లో సేవలు పూర్తిగా నిలిచి పోయాయి. ఎమ్మార్సీ కేంద్రాలకు తాళాలు ఉండడంతో మధ్యాహ్న భోజనం, పాఠశాలల్లోని పిల్లల హాజరు, ఆధార్ నమోదు, ఆన్ లైన్ సేవలు పూర్తిగా నిలిచి పోయాయి. ముత్తారం, రామగిరి మండలాల్లోని కేజీబీవీ విద్యాలయాల్లో బోధన పూర్తిగా నిలిచి పోయింది. దీంతో ఇంటర్మీడియట్, 10వ తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆందోళన చెందుతున్నారు. మరో రెండు నెలల్లో పరీక్షలు ఉండగా ఉపాధ్యాయులంతా సమ్మెలో ఉండటంతో విద్యాబోధన అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గంజాయి కేసులో ఒకరి అరెస్టు

మంథని, డిసెంబర్18: ముత్తారంలో గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజు తెలిపారు. బుధవారం మంథనిలో ఆయన మాట్లాడారు. ముత్తారం గ్రామానికి చెందిన రేపాల గట్టయ్య తన ఇంటి ఆవరణలో 12 గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ నరేశ్, ఏవో కలిసి సోదాలు చేయగా, గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. దీని విలువ సుమారు రూ. 1.20లక్షలు ఉంటుందన్నారు. గట్టయ్యను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా

జ్యోతినగర్, డిసెంబర్ 19: తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఫేస్ 2 కింద చేపట్టనున్న ప్రజాభిప్రాయ సేకరణ మరోసారి వాయిదా పడింది. రామగుండం ఎన్టీపీసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న 2,400మెగావాట్ల విద్యుదుత్పత్తి ప్రాజెక్టు నిర్మాణానికి గురువారం జరగాల్సిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం అనివార్య కారాణాలతో కలెక్టర్ వాయిదా వేసినట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. తిరిగి ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించే తేది ఇంకాను ఖరారు కాలేదు. ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జిల్లా ప్రజాపరిషత్ హైస్కూల్ క్రీడా మైదానంలో జరుగు ఈ ప్రజాభిప్రాయ సేకరణకు కాలుష్య నియంత్రణ మండలి మైదానంలో వేదిక, టెంట్లు ఏర్పాట్లు పనులు కొనసాగిస్తున్న క్రమంలో కార్యక్రమం వాయిదాతో వాటి తొలగింపు పనులు చేపట్టారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి

పెద్దపల్లి, డిసెంబర్18: కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, ఇటీవల గ్రూప్-4 ద్వారా ఎంపికైన వార్డు ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్లకు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో ఎంపికైన అభ్యర్థులు విధుల్లో చేరగా, కేటాయించిన శాఖకు సంబంధించిన నియామక పత్రాలను అందచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట శివప్రసాద్, ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడా పోటీలు

అంతర్గాం, డిసెంబర్ 18: మండల కేంద్రంలో సీఎం కప్-2024 జిల్లా స్థాయి ఫుట్ బాల్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలలో మహిళా విభాగంలో ధర్మారం మండల జట్టు విజేతగా, పాలకుర్తి మండలం జట్టు రన్నర్‌గా నిలిచింది. పురుషుల విభాగంలో విన్నర్‌గా అంతర్గాం మండలం, రన్నర్‌గా రామగుండం జట్టు నిలిచాయి. తహసీల్దార్ రవీందర్, ఎస్సై వెంకటస్వామి హాజరై పోటీలను ప్రారంభించారు. ఎంపీడీవో అలీం, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి గణపతి, నిర్వాహకులు శోభారాణి, సోమశేఖర్, మాధవి, కాజోలీ, శ్రీవిష్ణు, శ్రీనివాస్, విజయ్, జావిద్, జిల్లా అధ్యక్షుడు నాయుడు, నరేశ్, వెంకట్రావు, సత్యనారాయణ, విజయ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

క్రీడా సామగ్రి అందజేస్తున్న రఘువీర్ సింగ్

జూలపల్లి, డిసెంబర్ 18 :ఆటల పోటీల్లో క్రీడాకారులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జూలపల్లిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలలకు రూ. 4 వేల విలువైన క్రీడా సామగ్రి, పతకాలు, జ్ఞాపికలు, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారి వెంకటరాంబాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్, హెచ్ఎం లక్ష్మణ్, పీఈటీ నాగరాజు, ఆర్గనైజర్ రేశవేని మహేశ్ పాల్గొన్నారు.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్స్ డే

రామగిరి, డిసెంబర్ 18: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలను అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18 నుంచి సంస్థ వ్యాప్తంగా డిమాండ్స్ డే నిర్వహించనున్నట్లు ఐఎఫ్‌టీయూ నాయకుడు ఏ.వెంకన్న తెలిపారు. ఆర్జీ-3 ఓసీపీ-1లో బుధవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికాంలోకి వచ్చి ఏడాదవుతున్నా హామీని నిలబెట్టుకోవడం లేదని మండిపడ్డారు. కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణి వ్యాప్తంగా డిమాండ్ ప్లకార్డులతో మూడు రోజుల పాటు నిరసన ప్రదర్శించాలన్నారు. సమావేశంలో నాయకులు రాజనర్సు, నర్సయ్య, రమేశ్, శ్రీనివాస్, సురేశ్, సంపత్, లింగన్న, మొండి, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Kunduri Nagendra Babu S/o. Subbarao (Old Name) H.No: 3-5-35/A, Shanthinagar, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. my Name was changed to Kunduru Nagendra Babu, S/o. Subbarao (New Name) TTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

మాతాశిశు ఆరోగ్య కేంద్రంపై నిర్లక్ష్యం

మాట్లాడుతున్న తగరం సుమలత

మంథని రూరల్, డిసెంబర్ 18: మాతాశిశు ఆరోగ్య కేంద్రంపై నిర్లక్ష్యం చూపుతున్నారని మాజీ జడ్పీటీసీ తగరం సుమలత ఆరోపించారు. గ్రామ శివారులోని మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాతా శిశు ఆరోగ్య కేంద్రం కళకళలాడితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వెలవెలబోతున్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పుట్ట మధూకర్, పుట్ట శైలజ దవాఖానపై ప్రత్యేక దృష్టి సారించి మెరరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం వైద్యశాలలో గైనకాలజిస్ట్ లేక పోవడంతో గర్భిణులకు సేవలు అందడం లేదన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గ కేంద్రంలో ఇలాంటి పరిస్థితులు ఉండటం బాధకరమన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మంథని మాతాశిశు దవాఖానలో గైనకాలజిస్ట్‌ను నియమించి, ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్ లాల్, ఆరెపల్లి తిరుమల, పుప్పాల భాగ్యలక్ష్మి ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

సుల్తానాబాద్ రూరల్, డిసెంబర్ 18: పరీక్ష రాసేందుకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెద్దపల్లికి చెందిన జాన్ ప్రకాశ్ డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పరీక్షల కోసం బుధవారం ఉదయం జాన్ ప్రకాశ్ అతని క్లాస్‌మేట్ కరుణాకర్‌తో కలిసి స్కూటీపై కరీంనగర్ వెళ్తుండగా సుల్తానాబాద్‌కు చెందిన మరో క్లాస్ మేట్ భానును స్కూటీపై ఎక్కించుకొని వెళ్తుండగా దుబ్బపల్లి రహదారిపై లారీ యూట్నర్ తీసుకుంటుండగా స్కూటీ అదుపుతప్పి లారీ వెనుక ఢీకొంది. ఈ ఘటనలో ముగ్గురికి త్రీవ గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108కు సమాచారం ఇచ్చారు. కరీంనగర్‌లోని ప్రైవేట్ దవఖానకు తరలించారు. కుటంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

జ్యోతినగర్, డిసెంబర్ 18: ఎన్టీపీసీ రాజీవ్ రహదారి టీటీఎస్ గేట్ ఏరియాలో బుధవారం కారు స్కూటీని ఢీకొట్టిన ప్రమాదంలో కుడిదల శంకర్ అనే తాపీమేస్త్రీకి గాయాలయ్యాయి. సర్వీస్ రోడ్డు నుంచి మెయిన్‌రోడ్డుకు స్కూటీపై వస్తున్న శంకర్‌ను కారు ఢీకొంది. దీంతో కిందపడిన శంకర్‌కు తలకు బలమైన గాయంతో ప్రాణాపాయ స్థితిలో ఉండగా 100 సిబ్బంది గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతున్నాడు.

మొండి బకాయిదారుల ఆస్తుల జప్తునకు నోటీసులు

కోల్‌సిటీ, డిసెంబర్ 18: రామగుండం నగర పాలక సంస్థకు మొండి బకాయిలు పడిన వారి ఆస్తుల జప్తునకు బుధవారం నోటీసులు జారీ చేశారు. నగరంలోని శ్రీ నగర్ కాలనీలోని లోటస్ ఎంబీఏ కళాశాల బకాయిలు రూ.14,67,845లు, మాతంగి కాలనీలోని వీరాంజనేయ ఇండస్ట్రీస్ కు రూ.18,40,006, అల్లూరులోని పణి జూనియర్ కళాశాల బకాయిలు రూ.9,00,013, యైటింక్లయిన్ కాలనీలోని శివారెడ్డి ఇంటి బకాయిలు రూ.11,67,350, ఇదే కాలనీలోని కాసర్ల పాపయ్య ఇంటి బకాయిలు రూ.2,58,546లు ఉండగా రామగుండం తహసీల్దార్ కార్యాలయం ద్వారా ఫారం-5 నోటీసులు జారీ చేసినట్లు ఇన్‌చార్జి కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ తెలిపారు. బకాయిదారులు ఈనెల 31లోగా పెనాల్టీతో ఆస్తి పన్ను చెల్లించని పక్షంలో ఆస్తులను వేలం వేయనున్నట్లు తెలిపారు.

జాతీయ పోటీలకు ఎంపిక

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 18: స్థానిక యువర్సిటీ పీజీ కళాశాలకు చెందిన ఎంబీఏ విద్యార్థులు సోగాల అక్షర్, బండి ఆనంద్ ఈ నెల 21నుంచి 23 వరకు చైన్నయ్‌లోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగే జాతీయస్థాయి సౌత్‌వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ స్విమింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ స్పోర్ట్సు బోర్డు ప్రకటించింది. సోగాల అక్షర్ 100, 50మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్, బండి ఆనంద్ 100, 200 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగ పోటీల్లో పాల్గొనడంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ రామాకాంత్, అధ్యపకులు, శాతవాహన యూనివర్సిటీ స్పోర్ట్సు బోర్డు సెక్రటరీ నిజామొద్దీన్ మున్వర్, ఫిజికల్ డైరెక్టర్ విజయ్‌కుమార్ విద్యార్థులను అభినందించారు.

సీపీఐఎంఎల్ ధర్నా

క